శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



# ప్రధాని మోడీని కలిసిన వేమిరెడ్డి దంపతులు



**కోవూరు డిసెంబర్ 12 ప్రభాతవార్త** దేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం ఢిల్లీలోని ప్రధానమంత్రి కార్యాలయానికి వెళ్లిన ఎంపీ దంపతులు ప్రధాన మంత్రిని శాలువతో సత్కరించారు అనంతరం పుష్ప గుచ్చం అందజేసి మెమెంటోను బహుకరించారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి దంపతులను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రత్యేకంగా పలకరించారు. భారతదేశాన్ని ఊహించని విధంగా అభివృద్ధి పథంలో నడిపిస్తున్న నరేంద్ర మోడీ కి వేమిరెడ్డి దంపతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.నరేంద్ర మోడీ సారథ్యంలో భారతదేశం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. భారతదేశాన్ని అగ్రప్రధాన నిలుపుతున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కలవడంపై వేమిరెడ్డి.దంపతులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలు విషయాలపై వారు ప్రధానమంత్రితో ప్రత్యేకంగా చర్చించారు.

## రైతుబిడ్డను... ట్రాక్టర్ నడుపుతా... నాట్లువేస్తా...
### రైతులను ఆకట్టుకున్న మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి




**కావలి, డిసెంబర్12 ప్రభాతవార్త** తాను రైతుబిడ్డనని, పొల్లాలో ట్రాక్టర్ నడుపుతానని, నాట్లుకూడా వేస్తానని అంటూ ట్రక్టర్ నడుపుతూ రైతులను కావలి వైసిపి నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అందరినీ ఆకట్టుకున్నారు. గురువారం కావలి రూరల్ మండలం తాళ్లపాలెం పంచాయితీలోని పంటపొలాల్లో రైతులకోరికమేరకు సరదాగా కాసేపు ట్రాక్టర్‌తో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి పొలందున్నారు. రైతులతో ముచ్చటించారు. తాను ఎల్లవేళలా రైతులకు అండగా ఉంటానని తెలిపారు. తన పాలనలో రైతులను అన్నివిధాలా అక్కునచేర్చుకుని కాపాడినవైనాన్ని గుర్తుచేశారు. చివరిఆయకట్టువరకు సాగునీరును తీసుకువెళ్లి రైతులపొలాలు పండేలాపాటుపడ్డానన్నారు.

## గాయపడిన కార్మికుడికి అండగా ఉంటా మేయర్ స్రవంతిజయవర్ధన్



**నెల్లూరు కార్పొరేషన్,డిసెంబర్ 12,ప్రభాతవార్త :** నగరంలోని వాహబ్ పేట ప్రాంతంలో విధులు నిర్వహిస్తూ గాయపడి నారాయణ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న డ్రైనేజీ కార్మికుడు జి.పెంచలయ్యను మేయర్ స్రవంతిజయవర్ధన్ గురువారం పరామర్శించారు. వాహబ్ పేట ప్రాంతంలో బుధవారం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు నిర్వహిస్తూ మున్సిపల్ కార్మికుడు జి.పెంచలయ్య ప్రమాద వశాతు గాయపడి తన చేతి రెండు వేళ్ళు బాగా గాయపడడం జరిగింది. దీంతో విషయం తెలుసుకున్నమేయర్ స్రవంతిజయవర్ధన్ వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి అతని కి కావలసిన వైద్య సహాయనికి కావలసిన ఏర్పాట్లు చేయడం జరిగింది. అలాగే మేయర్ స్రవంతిజయవర్ధన్ స్వయంగా నారాయణ హాస్పిటల్ కు చేరుకొని గాయపడిన కార్మికుడు జి.పెంచలయ్య ను పరామర్శించారు. గాయపడిన కార్మికుడికి పూర్తిగా అండగా ఉంటామని వైద్యానికి కావాల్సిన సహాయం నగరపాలక సంస్థ ద్వారా అందిస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో మేయర్ వెంట నగరపాలక సంస్థ అధికారులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర విజన్ 2047 కార్యక్రమం ఏర్పాట్లలో నెల్లూరు కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, డిసెంబర్ 12, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న స్వర్ణాంధ్ర విజన్ 2047 కార్యక్రమం ఏర్పాట్లలో భాగంగా నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ కు పారిశుద్ధ్య నిర్వహణ విధులను కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. ఈ మేరకు గురువారం ఆయన విజయవాడలోని ఇందిరాగాంధీ స్టేడియంలో జరగనున్న కార్యక్రమానికి సంబంధించి ముఖ్యమంత్రి కార్యాలయం సిబ్బందితో కలిసి పనులను పర్యవేక్షించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం జరగనున్న ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో విచ్చేసే ప్రజాప్రతినిధులు, ప్రజలకు పారిశుద్ధ్య పరంగా అందజేయాల్సిన అన్ని ఏర్పాట్లను కమిషనర్ నేతృత్వంలోని ప్రత్యేక బృందాల ద్వారా ఏర్పాట్లను చేపడుతున్నారు.

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, డిసెంబర్ 12, ప్రభాత వార్త :** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి గురువారం సాయంత్రానికి 2903క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 72.448 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 150, ఎన్ఎఫ్‌సికి 500, పెన్నా డెల్టాకు 2550, కండలేరు వరద కాలువకు1200 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 99.822మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

# రైల్వేగేట్ల స్థానంలో ఆర్ఓబీ, ఆర్‌యుబీలు ఏర్పాటుచేస్తాం

### ప్రతి ప్రాంతాన్ని అనుసంధానం చేయడమే లక్ష్యం
### కావలి ఎమ్మెల్యే దగుమాటి






**కావలి, డిసెంబర్12 ప్రభాతవార్త** కావలి నియోజకవర్గంలోని దగదర్తి మండలం నుండి కావలి రూరల్ మండలం వరకూ విస్తరించిఉన్న రైల్వేలైన్‌పై రైల్వేగేట్ల స్థానంలో రైలు ఓవర్ బ్రిడ్జి (ఆర్ఓబీ), రైలు అండర్ బ్రిడ్జి (ఆర్‌యుబీ)లను ఏర్పాటుచేస్తామని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. గురువారం కావలి పట్టణంలోని చౌదరి పాలెం రైల్వేగేటు, పమిడి స్కూల్ సమీపంలోని రైల్వేగేటు, కచ్చేరిమిట్ట ఫైర్‌స్టేషన్ రోడ్డుమీదుగా నూతనంగా ఏర్పాటుచేయబోయే రైలు ఓవర్‌బ్రిడ్జి, పెద్దపవనిరోడ్డులోని రైల్వేగేటు, బోగోలు మండలంలోని బోగోలు రైల్వేగేటు, కుమ్మరగుంట రైల్వేగేట్లను దక్షిణమధ్యరైల్వే సీనియర్ డివిజనల్ ఇంజనీర్ కెడియస్ కృష్ణ రైల్వే సిబ్బందితో కలిసి జోరువర్షంలో ఎమ్మెల్యే దగుమాటి పరిశీలించారు. స్థానిక ప్రజలు వారి సమస్యలను రైల్వే అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగుమాటి మాట్లాడారు. ఏళ్లతరబడి నిర్మాణానికి నోచుకోక ప్రజలు తీవ్రఅవస్థలు పడుతున్నారన్నారు. కావలి పట్టణ పెద్దపవనిరోడ్డులో రైల్వే అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మాణానికి త్వరితగతిగతిన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అలాగే కచ్చేరిమిట్ట ఫైర్‌స్టేషన్ రోడ్డులో రైలు ఓవర్‌బ్రిడ్జి నెలకొల్పడానికి, చౌదరిపాలెంవద్ద అండర్‌పాస్, పమిడిస్కూల్ వద్ద అండర్‌పాస్, కుమ్మరగుంటవద్ద అండర్‌పాస్, బోగోలువద్ద ఓవర్‌బ్రిడ్జిల ఏర్పాటు చేయడానికి అధికారులు పరిశీలనకు రావడం జరిగిందన్నారు. ప్రమాదాలను, ట్రాఫిక్ ఇబ్బందులను తొలగిస్తూ పట్టణంలోని ప్రతి ప్రాంతాన్ని మరొక ప్రాంతంతో అనుసంధానం చేయడం, ట్రాఫిక్ నియంత్రణ, ప్రమాదాలు నివారించడమే తన లక్ష్యమన్నారు. కావలి పెద్దపవని ఫ్లైఓవర్ నిర్మాణానికి 62కోట్లు అవసరమని, అదే అండర్‌పాస్ నిర్మాణం అతితక్కువ ఖర్చుతో పూర్తవుతుందన్నారు. దీంతో ప్రజల ఇబ్బందులు తొలుగుతాయన్నారు. అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించి త్వరలో అన్ని అనుమతులు వచ్చేలా కృషిచేస్తామన్నారు. ఈ రోజు పరిశీలన జరిపిన అధికారులు త్వరలో డిపిఆర్ తయారుచేసి అనుమతులకు పంపిస్తామని చెప్పడం సంతోషకరమన్నారు. కొద్దిరోజులక్రితమే రైల్వే డిఆర్ఎంను కలిసి మన ప్రాంత సమస్యలు వివరించానని గుర్తుచేశారు. దక్షిణమధ్య రైల్వే అధికారులు పనితీరు చాలా వేగవంతంగా ఉందన్నారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సహకారంతో నియోజకవర్గంలో అన్ని రైల్వేగేట్లవద్ద ఫ్లైఓవర్‌బ్రిడ్జిలు, అండర్‌పాస్ బ్రిడ్జిలు నిర్మాణం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి మున్సిపల్ కమీషనర్ జి.శ్రావణ్‌కుమార్, కావలి తహశీల్దారు శ్రావణ్‌కుమార్, బోగోలు తహశీల్దారు మలిశెట్టి సురేష్‌బాబు, టిడిపి పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్‌బాబు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి మాజీ ఏఎంసి ఛైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్లు, టిడిపి కావలి నియోజకవర్గ లీగల్‌కన్వీనర్ గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, కండ్లగుంట మధుబాబునాయుడు, బొట్లగుంట శ్రీహరినాయుడు, తిరివీధి ప్రసాద్, రోడ్లు భవనాలశాఖ అధికారులు, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# నిజమైన భూ యజమానుల కోసమే రెవెన్యూ సదస్సు

**లింగసముద్రం, డిసెంబర్ 12, ప్రభాతవార్త** పెంట్రాల సచివాయలంలో గురువారం జరిగిన రెవెన్యూ సదస్సుకు కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నిజమైన భూ హక్కుదారుల కోసమే మీ భూమి మీ హక్కు పేరుతో రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతుందని,ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క రైతు ఉపయోగించుకుని భూ సమస్యలను పరిష్కరించుకోవాలని ఎమ్మెల్యే ఇంటూరి నారగేశ్వరరావు పేర్కొన్నారు. మీ భూమి మీ హక్కు కార్యక్రమం పేరుతో డిసెంబర్ 6 నుంచి జనవరి 8వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో రీ సర్వే పేరిట రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని, ముఖ్యంగా లింగసముద్రం మండలంలో వైసీపీ నాయకులు పేదల భూములు ఆన్‌లైన్ ఎక్కించుకోవడం లాంటి చాలా సమస్యల ద్వారా రైతులను ఎంతో ఇబ్బంది పెట్టారని విమర్శించారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి అర్జీదారులకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సీతామాలక్ష్మి, ఎంపీడీఓ కట్టా శ్రీనివాసులు, మండలస్థాయి అధికారులు, రెవెన్యూ అధికారులు, లింగసముద్రం మండల గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# జిల్లాలో దిగ్విజయంగా రెవెన్యూ సదస్సులు

### జేసి కార్తీక్ - స్వర్ణాంధ్ర 2047 కార్యక్రమానికి జిల్లా నుండి 350 మంది హాజరు
### జాయింట్ కలెక్టర్ కార్తీక్



**నెల్లూరు అర్బన్, డిసెంబర్ 12, ప్రభాతవార్త** గ్రామాల్లో రెవెన్యూ సదస్సు దిగ్విజయంగా జరుగుతు జరుగుతున్నాయి అని జాయింట్ కలెక్టర్ కార్తీక్, వార్త దినపత్రికకు తెలిపారు. ప్రతి గ్రామాల్లో చిన్న చిన్న సమస్యలు వస్తున్నాయని దానిని సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని జెసి తెలిపారు. ఒక్కక గ్రామంలో 50 అర్జీలు వస్తున్నాయని రీ సర్వే సమస్యలు రెవెన్యూ సదస్సులు పూర్తయ్యే లోపల పరిష్కరిస్తామని కార్తీక్ తెలిపారు. రేపు జరగబోయే స్వర్ణాంధ్ర 2047 కార్యక్రమానికి జిల్లాలో అధికారులందరూ సహకరించాలని విజయవాడ ఇంద్ర గాంధీ స్టేడియంలో జరిగే ఈ ఈ కార్యక్రమం జిల్లా నుండి, 8 బస్సుల్లో 350 మంది బయలుదేరారు అని కార్తీక్ తెలిపారు. రేషన్ కార్డులకు సంబంధించి జిల్లాలో ఎనిమిది లక్షల కార్డు హోల్డర్లు, ఉన్నారని రేషన్ సరుకులు ప్రతి నెల, 18 శాతం మంది తీసుకోవడం లేదని వీళ్ళని గుర్తించి చర్యలు తీసుకుంటామని కార్తీక్ తెలిపారు. ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితం సంబంధించి, కొంతమందికి, నగదు బ్యాంకు ఖాతాలో, పడడం లేదని తెలిపి ఉన్నారని వాళ్లకి ఈ కేవైసీ ఆధార్ బ్యాంకు లింక్ అకౌంట్ కి చేసి ఉంటేనే పడుతుందని అందరికీ పడేలా చర్యలు తీసుకుంటున్నామని కార్తీక్ తెలిపారు.

# అందరికి అందుబాటులో ఉంటా

### సమస్యలను పరిష్కరిస్తా

**నెల్లూరు, డిసెంబర్ 12, ప్రభాతవార్త -**వైద్యం ఎన్నికల సమయంలో ప్రచారాలకు వచ్చిన నేతలు.. గెలిచిన తర్వాత ఓటర్లకు అందుబాటులో ఉండరు కానీ మంత్రి పొంగూరు నారాయణ సతీమణి రమాదేవి మాత్రం డిఫరెంట్ భర్తను గెలిపించాలంటూ ఎన్నికల సమయంలో విస్తృతంగా ప్రచారం చేసిన ఆమె.. నారాయణ గెలిచి మంత్రి అయిన తర్వాత కూడా కార్యకర్తలకు ఆమె అందుబాటులో ఉంటున్నారు. దివ్యాంగులకు వీల్ చైర్లు, వీది వ్యాపారులకు తోపుడు బండ్లు పంపిణీ చేస్తూ నేనున్నానని భరోసా ఇస్తున్నారు. తాజాగా ముస్లిం మహిళలతో ఆమె ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఆప్ క్కైస్ హై అంటూ అందరిని చిరునవ్వుతో పలకరించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి ముస్లిం మహిళలకుఅండగా ఉంటానని అన్నారు. ఎలాంటి కష్టం వచ్చినా తనను సంప్రదించాలని రమాదేవి పిలుపునిచ్చారు. మంత్రి పొంగూరు నారాయణ గెలుపు కోసం పని చేసిన ప్రతి ఇక్కరికి తోడుగా ఉంటానని ఈ సందర్భంగా ఆమె భరోసా ఇచ్చారు. అనంతరం ముస్లిం మహిళలకు పలు గేమ్స్ నిర్వహించి వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమం నారాయణ మెడికల్ కాలేజీ ఆడిటోరియంలో జరిగింది.



# విపిఆర్ పొండేషన్ ఆధ్వర్యంలో జాబ్ మేళా

**నెల్లూరు రూరల్, డిసెంబర్ 12, ప్రభాతవార్త** నెల్లూరు పార్లమెంట్ నియోజకవ్గ పరిధిలో యువతకు ఉద్యోగ కల్పనే ధ్యేయంగా ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరు కనుపర్తిపాడులోని విపిఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో ఈ నెల 15వ తేది ఆదివారం ఉదయం 10 గంటలకు మెగా జాబ్ మేళా నిర్వహించనున్నారు. 10 వేల మందికి ఉద్యోగావకాశాలు కల్పనే లక్ష్యంగా ఎస్సెన్చ్యూర్, విప్రో, జెన్‌పెట్, సుథర్‌లాండ్, టెక్ మహేంద్రా, టెలిపర్ఫామెన్స్, హెక్సావేర్, ఫ్లిప్ కార్ట్, యాక్సిస్ బ్యాంక్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, ఎంఈఐఎల్, కెజికె, టాటా ట్రెన్ట్, ఎల్అండ్‌టి ఫైనాన్స్, హిటరో, లాబ్స్, లాంటి 100కు పైగా ఐటి, నాన్ ఐటి కంపెనీలు పాల్గొంటాయన్నారు. పదవ తరగతి, ఐటిఐ, డిప్లమా, ఇంటమీడియట్, బిటెక్, ఎంటెక్, బిఎస్సి, బికాం, బిబిఎ, ఎంఎస్‌సి, ఎంకామ్, ఎంసిఎ, ఎంబిఎ, బి ఫాం, డి ఫామ్, ఎం. ఫామ్, నర్సింగ్, హాస్పిటల్ మేనేజ్మెంట్ తదితర విద్యార్హతలున్న యువతీ యువకులు విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. రిజిస్ట్రేషన్ ఉచితమని ప్యాకేజీ వివరాలు 1.44 ఎల్‌పిఏ నుంచి 5 ఎల్‌పిఏ ఉంటుందన్నారు. జాబ్ మేళాలో పాల్గొనే వారు రెస్యూమ్ 10, విద్య సర్టిఫికేట్లు, ఆధార్, పాన్ జిరాక్స్‌లు, పాస్‌పోర్టు సైజ్ ఫోటోలు 2, తీసుకురావాలన్నారు. మరిన్ని వివరాలకు 9063744225, 8121212873 నంబర్‌కు సంప్రదించాలన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని కలిసిన ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి



**నెల్లూరు రూరల్, డిసెంబర్ 12, ప్రభాతవార్త** మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని కలిసిన ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి గురువారం తాడేపల్లిలో మాజీ ముఖ్యమంత్రి ప్రెస్ మీట్ నిర్వహించిన అనంతరం క్యాంప్ కార్యాలయంలో జగన్మోహన్ రెడ్డిని వైయస్సార్ కాంగ్రెస్ నెల్లూరు నగర ఇంచార్జ్ ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి కలవడం జరిగింది ఈ సందర్భంగా నెల్లూరుకు సంబంధించిన పలు అంశాలను జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది జగన్మోహన్ రెడ్డి సూచనలు పాటిస్తూ నెల్లూరు నగర నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేస్తానని పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు

## భూసమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు




**వింజమూరు,డిసెంబర్12,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ సదస్సులను నిర్వహించి రెవెన్యూలో నెలకొన్న భూసమస్యలను పరిష్కరిస్తుందని తహసిల్దార్ హమీద్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని శంఖవరం గ్రామంలో రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈసందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ 33రోజులపాటు జరిగే రెవెన్యూ సదస్సుల్లో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించి వాటిపై చర్చించి వీలైనంతవరకు సదస్సులోనే సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తామన్నారు. తీసుకున్న ప్రతి అర్జీకి రశీదు ఇస్తారన్నారు. భూయజమానుల సమస్యల పరిష్కారంపై దృష్టి సారిస్తామన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఫ్రీహోల్డ్ 22ఎ కు సంబంధించిన భూములు, ఇతర భూ సమస్యలు , వివాదాలపై పరిష్కారం కోసం ఈసదస్సులను రైతులు వినియోగించుకోవాలన్నారు. ప్రతి సమస్యను 45రోజుల్లోపు పరిష్కరిస్తామన్నారు. ఈ సదస్సులో 95అర్జీలు వచ్చాయని తహసిల్దార్ తెలిపారు. ఈకార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది , ప్రజలు పాల్గొన్నారు.

## చేవూరు గ్రామంలో పొలం బడి కార్యక్రమం




**గుడ్లూరు, డిసెంబర్ 12, ప్రభాతవార్త :** మండలంలోని చేవూరు గ్రామంలో మండల వ్యవసాయాధికారి బి.రవికుమార్ అధ్యక్షతన గురువారం పొలం బడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి మాట్లాడుతూ తక్కువ నీటితో ఎక్కువ దిగుబడినిచ్చే పద్ధతిలో వరి నారుని పెంచడానికి ఒక సెంటు భూమి సరిపోతుందని, ఇలా సెంటు భూమిలో పెంచిన వరి నారు సరిగ్గా ఒక ఎకరాకు సరిపోతుందన్నారు. వరిని పెంచడానికి ఉపయోగించే భూమిని మెత్తగా దున్ని దమ్ము చేసి ఎత్తుగా తయారు చేయాలని, చట్టు కాలువ తీసుకోవాలని, ఈ విధంగా తయారు చేసుకున్న భూమికి భాగా చివికిన మెత్తటి పశువుల ఎరువుని ఒక పొరలాగా చల్లుకోవాలన్నారు. ఈ విధంగా తయారు చేసుకున్న భూమికి భాగా చవికిని మొత్తటి పశువుల ఎరువుని ఒక పొరలాగా ఆ చల్లుకోవాలన్నారు. దానిమీద మండె కట్టిన, మొలకెత్తిన విత్తనాలను పలుచగా చల్లాలి. విత్తనాలపై మరలా మరో పొర పశువుల ఎరువు చల్లి గడ్డితో కప్పాలన్నారు. మొలక వచ్చిన వెంటనే గడ్డిని మొలకలు దెబ్బతినకుండా తీసివేయాలన్నారు. ఈ పద్దతిలో వరి నారుని 8 నుండి 12 రోజుల దశలో నాటుకోవడం మంచిదన్నారు. అందుకు తగిన ఆ విధంగా రోజు నారుమడికి నీరు చల్లడం వల్ల సుమారు 8 రోజులలో 2 నుండి 3 ఆకులతో వరి నారు దృఢంగా పెరుగుతుందన్నారు. ముందుగా మార్కర్ పరికరం సహాయంతో ప్రధాన పొలంలో 25 ఇంటూ 25 సెంటీమీటర్ల గురలు వేసుకోవాలన్నారు. ఆ తరువాత పెరిగిన వరి నారుని జాగ్రత్తగా మట్టితో సహా ముందుగా 25 ఇంటూ 25 సెంటీ మీటర్లు గురుతూ వేసుకున్న గీతలలో నాటుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, గ్రామ వ్యవసాయ సహాయకులు పి.రఘు, రైతులు పాల్గొన్నారు.

## ఉదయగిరి వైకాపా ఇన్‌ఛార్జీ మేకపాటి రాజగోపాల్‌రెడ్డి నిర్వహించే ర్యాలీని జయప్రదం చేయండి



**ఉదయగిరి, డిసెంబర్ 12, ప్రభాతవార్త :** నేడు వీఆర్సీ సెంటర్ నుండి కలెక్టర్ కార్యాలయం వద్దకు జన సమూహంతో ర్యాలీగా బయలుదేరు తున్నామని ఉదయగిరి నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జీ మేకపాటి రాజగో పాల్‌రెడ్డి గురువారం తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం 10గంటల కు నెల్లూరులో ర్యాలీ కార్యక్రమం చేపడుతున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులను మోసం చేస్తూ పెట్టుబడి సాయం ఇవ్వకపోవడం, ఉచిత పంటల భీమాని ఎత్తివేయడం, గత వైసీపీ ప్రభుత్వంలో సూచివాలయం ద్వారా ఇస్తున్న యూరియా వంటి ఎరువులకు ముందుగా డబ్బులు చెల్లించమని అడగటం వంటి సమస్యలపై నెల్లూరు నగరంలోని వీఆర్సీ సెంటర్ వద్ద గల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి వినతిపత్రం సమర్పించడం జరుగుతుందన్నారు. ఈ ర్యాలీ కార్యక్రమానికి ఉదయగిరి నియోజకవర్గంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అన్నదాతలు తప్పనిసరిగా పాల్గొని పై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## 3,4,5 తరగతుల విద్యార్థులకు నెలకి ఒక్కసారైనా క్విజ్ కాంపిటేషన్స్, సెమినార్స్ నిర్వహించాలి



**ఉదయగిరి, డిసెంబర్ 12, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరి మండల విద్యాశాఖాధికారి -1 షేక్ మస్తాన్ వలి మండల పరిషత్ ప్రాథమిక పాటశాల ఉదయగిరి నార్త్ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యాశాఖాధికారి గురువారం జరుగుతున్న స్వీయ మదింపు పరీక్షలను పరిశీలించిన అనంతరం విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి డిక్షనరీలు గ్రంధాలయ పుస్తకాలు ప్రతి రోజు విద్యార్థులు చదివే విధంగా చూడాలని తగు సూచనలు చేశారు. విద్యార్థులకు నెలకి ఒక్క సారైనా క్విజ్ కాంపిటేషన్స్, సెమినార్స్ నిర్వహించాలని ఈ విధంగా నిర్వహించడం వలన విద్యార్థులలో అంతర్గతంగా దాగి ఉన్న సామర్థ్యాలు, సృజనాత్మక శక్తి వెలికి తీయబడతాయని తెలియజేశారు. తదుపరి డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనంను పరిశీలలిస్తూ విద్యార్థుల సంఖ్యను బట్టి తగు మోతాదుల్లో పప్పు ధాన్యాలు, నూనె, కూరగాయాలు వేయాలని నిర్వాహకులకు సూచించారు. మన బడి మన భవిష్యత్ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జాఫర్ మోదీన్, ఉపాధ్యాయులు సలీం, సందానీ బేగం తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోండి



**ఉదయగిరి, డిసెంబర్ 12, ప్రభాతవార్త :** ఉదయగిరి మండలంలో ఈనెల 14న జరిగే లోక్‌అదాలత్ కార్యక్రమాన్ని కక్షి దారులు సద్వినియోగం చేసుకోవాని ఉదయగిరి ఎస్సై కర్నాటి ఇంద్రసేనారెడ్డి కోరారు. గురువారం ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల పరిధిలోని 17 పంచాయతీల్లో క్షణికా వేశంలో జరిగిన ఘటనలను రాజీ పడద గిన కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కారం చేసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలన్నారు. ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు.

## అడిగిన ప్రతి ఒక్కరికి పని కల్పించాలి



**ఉదయగిరి, డిసెంబర్ 12, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరిలోని స్థానిక శ్రీ శక్తి భవనం నందు గురువారం ఉదయగిరి నియోజకవర్గ పరిధిలోని 8 మండలాల ఏపీవోలు, ఫీల్డ్ అసిస్టెంట్లతో సీనియర్ మేటీలతో సీఓలతో సమీక్ష సమావేశం గురువారం జిల్లా ప్రాజెక్టు డైరక్టర్ గంగా భావాని నిర్వహించారు. గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో అడిగిన ప్రతి ఒక్కరికి పని కల్పించాలని జిల్లా డ్వామా ప్రాజెక్టు డైరక్టర్ బి.గంగా భవాని తెలిపారు. గురువారం ఉదయగిరి నియోజకవర్గం స్థాయి క్లస్టర్ సమావేశం జరిగింది. మాట్లాడుతూ పాంపాండ్స్ ఏర్పాటులో ఉపాధి సిబ్బంది నిర్లక్ష్యం వీడాలన్నారు. జిల్లా అధికారులు నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. అలాగే పనికి తగ్గ వేతనం ఉపాధి కూలీలకు వచ్చే విధంగా చూడాలన్నారు. పని ప్రదేశంలో ఉపాధి కూలీలకు నీళ్ల టెంటు తదితరవి ఉండాలన్నారు. ఉపాధి పని ద్వారా చెట్లు నాటే కార్యక్రమంలో రోడ్డుకు ఇరువైపులా నాటాలన్నారు. తదితర అంశాలపై క్లస్టర్ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో 8 మండలాల ఏపీవోలు, టీఏలు, ఈసీలు, సీఓలు ఫీల్డ్ అసిస్టెంట్లు, సీనియర్ మెట్లు తదితరులు పాల్గొన్నారు.

## రెవిన్యూసదస్సులను సద్వినియోగం చేసుకొండి




**వలేటివారిపాలెం డిశంబరు 12, ప్రభాతవార్త :** ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని స్దానిక తహసిల్దార్ అబ్దుల్ అమీద్ ప్రజలకు సూచించారు.గురువారం మండలంలోని లింగపాలెంలో రెవిన్యూసదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు.పలు భూసమస్యలపై లింగపాలెం,రోళ్లపాడు గ్రామాలకు చెందిన రైతులు వినతి పత్రాలు అందచేశారు.ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ భూసమస్యలపై అర్జీలు ఇచ్చే రైతులంతా సదరు భూమిపై గల పూర్తి హక్కుపత్రాలను అందచేయాలని కోరారు.రోళ్లపాడులోని మల్లేశ్వరస్వామి ఆలయభూములుకు ఈ-పాస్‌బుక్‌లు ఇవ్వాలని దేవాదాయశాఖ ప్రతినిది పావని తహసిల్దార్‌కు వినతి పత్రం అందచేశారు.సుమారు 15మంది వివిద సమస్యలపై అధికారులకు వినతిపత్రాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ప్రసాద్‌తోపాటు సచివాలయ,రెవిన్యూసిబ్బంది పాల్గొన్నారు.

## క్షయవ్యాధి నిర్మూలనలో భాగంగా అనుమానిత కేసుల గుర్తింపు కార్యక్రమం



**ఉదయగిరి, డిసెంబర్ 12, ప్రభాతవార్త :** ఉదయగిరి మండల పరిధిలోని కొండాయ పాలెం సచివాలయం పరిధిలో గల గానుగపెంట పల్లి గ్రామం నందు గురువారం క్షయ వ్యాధి అనుమానిత కేసుల గుర్తింపు కార్యక్రమంలో భాగంగా కళ్లె పరీక్షల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్న గండి పాలెం ప్రాధమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య విద్యాధికారి కలసపాటి వెంకట సుబ్బయ్య, భోగ్యం వెంకటేశ్వర్లు టీబీ ట్రీట్మెంట్ ఆర్గనైజర్.ఈ సంధ్భంగా యాక్టివ్ కేసు పెండింగ్లో భాగంగా క్షయ అనుమానిత కేసులను గల్ల పరీక్షలు సేకరించి పీహెచ్‌సీ గండిపాలెం, సీహెచ్‌సీ ఉదయగిరి పరీక్ష నిమిత్తం పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ షర్మిల ఆరోగ్య కార్యకర్తలు శ్రీనివాసులు, సుప్రజ, విజయలక్ష్మీ, ఆశా కార్యకర్త రామతులసి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ వెల్ఫేర్ బాలుర హాస్టల్‌ను సందర్శించిన వైద్యాధికారి శ్రావణి



**ఇందుకూరుపేట, డిసెంబర్ 12, ప్రభాతవార్త :** మైపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మైపాడు బీసీ వెల్ఫేర్ బాలుర హాస్టల్‌ను వైద్యాధికారి డాక్టర్ పి.శ్రావణి సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, అలాగే సీజనరల్ వ్యాధులపై అవగాహన మొదలగు అంశాలపై పిల్లలకు వివరించడం జరిగింది. అలాగే హాస్టల్లోని వంటశాలను టాయిలెట్స్‌ను పిల్లలు నివసించే గదులను పరిశీలించడం జరిగింది. పరిసరాల పరిశుభ్రత గురించి హాస్టల్ ప్రాంగణంలోని వ్యర్థాలను తొలగించాలని వార్డెన్ నరసింహులుకి సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ రామిరెడ్డి, ఎంఎల్‌హెచ్‌పీ విజయలక్ష్మీ, హెల్త్ అసిస్టెంట్ సతీష్, ఆశా కార్యకర్త కృష్ణమ్మ, పాల్గొన్నారు.

## ముదివర్తిపాలెం గ్రామంలో రెవెన్యూ సదస్సు

**ఇందుకూరుపేట, డిసెంబర్ 12, ప్రభాతవార్త :** ఎటువంటలి రెవెన్యూ సమస్యలు ఉన్న గ్రామాల్లో జరిగే రెవెన్యూ సదస్సు ద్వారా పరిష్కరించుకోవచ్చని ఎమ్మార్వో రమేష్ అన్నారు. ఇందుకూరుపేట మండలంలోని ముదివర్తిపాలెం గ్రామంలో రెవెన్యూ సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ ప్రజల రెవెన్యూ సమస్యలు తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా రెవెన్యూ సదస్సు అనే కార్యక్రమాన్ని తీసుకొచ్చిందన్నారు. దీని ద్వారా ప్రజలు తమ సమస్యలన్నీ పరిష్కరించుకోవచ్చన్నారు. గ్రామాల్లో ప్రజలు ఈసదస్సును వినియోగించుకోవాలన్నారు. 48 రకాల ఉచిత సేవలు సదస్సు ద్వారా ఉచితంగా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 5,6వార్డులలో డ్రైనేజి సమస్య పరిష్కారానికి కృషి



**బుచ్చి డిసెంబర్ 12 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీలోని 5,6 వార్డులలో డ్రైనేజి సమస్య ఉందని తమ దృష్టికి వచ్చిందని మీ సమస్యను పరిష్కరించే దిశగా ముందుకు సాగుతామని చైర్‌పర్సన్ మోర్ల సుప్రజామురళీ తెలిపారు. 5,6 వార్డులలో కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి, కౌన్సిలర్ షేక్ షాహుల్, రహమత్‌తో కలిసి ఆమె డ్రైనేజిని పరిశీలించారు. కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దృష్టికి డ్రైనేజి సమస్యను తీసుకొని వెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో మున్సిఫల్ సిబ్బంది ఉన్నారు.

## రైల్వే ఏడిఆర్‌ఎం తనిఖీలు

**బిట్రగుంట డిసెంబర్ 12 ప్రభాతవార్త:** విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని బిట్రగుంట రైల్వే స్టేషన్లో గురువారం రైల్వే ఏడిఆర్‌ఎం కే.శ్రీనివాసులు ఆకస్మికంగా పలు రైల్వే కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఆయన వెంట రైల్వే అధికారులు పాల్గొన్నారు.

## బిట్రగుంట రైల్వే అభివృద్ధిపై ఎంపీ వేమిరెడ్డి చొరవ ప్రశంసనీయం

**బిట్రగుంట డిసెంబర్ 12 ప్రభాతవార్త:** విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని బిట్టగుంట ప్రాంతంలో నిరుపయోగంగా ఉన్న వందలాది ఎకరాల రైల్వే ఆస్తులను సద్వినియోగం చేసుకొని ఏదైనా యూనిట్ ఏర్పాటు చేయాలని రైల్వే శాఖ మంత్రిని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కలిసి ప్రస్తావించడం ఎంతైనా అభినందనీయమని బిట్రగుంట రైల్వే ప్రాంత అభివృద్ధి అసోసియేషన్ అధ్యక్షుడు చల్లా నరహరి పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో జిల్లాలో ఉన్న, రాజ్యసభ సభ్యులు, రాష్ట్ర మంత్రులు, శాసనసభ్యులు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి స్ఫూర్తితో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ద్వారా ప్రధానమంత్రి దృష్టికి తీసుకువెళ్లి ఒత్తిడి తీసుకొని వచ్చి అభివృద్ధికి సహకరించాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు

## రహదారి సమస్యను పరిష్కరించిన టిడిపి నాయకులు



**వింజమూరు,డిసెంబర్12,ప్రభాతవార్త:** వింజమూరు మండలం శంఖవరంలో నెల కొన్న రహదారి ఏర్పాటు సమస్యను గురు వారం టిడిపి నాయకులు పరిష్కరించారు. జిల్లా టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, పట్టణ అధ్యక్షుడు కోడూరునాగిరెడ్డిలు మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామాల్లోని రహదారుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో శంఖవరంలో సమస్యగా రహదారి ఏర్పాటుకు కృషి చేశారు. ఈకార్యక్రమంలో భోరెడ్డి ఓబులురెడ్డి, జయన్న, కర్నం శ్రీనివాసులునాయుడు, హాజరత్‌రెడ్డి , స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## పొగకు పంటలో పాటించాల్సిన సస్యరక్షణ చర్యలపై శిక్షణ




**కందుకూరు, డిసెంబర్ 12, ప్రభాతవార్త :** రావుకొల్లు, శాఖవరం గ్రామాల్లో 26,27వ పొగాకు బోర్డు వేలం కేంద్రాల నిర్వహణ అధికారుల ఆధ్వర్యంలో పొగాకు పంటలో రసాయన అవశేష నిర్మూలన, ఎన్టీఆర్‌ఎం నిర్మూలన మీద శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో 26వ వేలం నిర్వహ ణాధికారి ఎం.కిరణ్, 27వ వేలం కేంద్ర నిర్వహణ అధికారి చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం పొగాకు పంటలో సీటీఆర్ఐ అధికారులు సూచించిన పురుగు మందులను మాత్రమే అవసరం అయిన మోతాదులో పిచికారి చేయాలన్నారు. పురుగు మందుల అవశేషాలు, పొగకేతర అన్యపదార్థాలు లేని పొగాకును పండించడం ద్వారా మంచి మంచి దిగుబడితో పాటు మంచి ధరలు పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమలో సీనియర్ గ్రేడింగ్ ఆఫీసర్ శివ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం అంతర్జాతీయంగా వాతావరణ పరిస్థితులు కారణంగా పొగాకు పండించే బ్రిజల్, చైనా, జింబంబే మొదలగు దేశాల్లో పొగాకు ఉత్పత్తి అధికంగా ఉంది, కావున ఈ సంవత్సరం మన దేశంలో పొగాకు ధరలలో హెచ్చ తగ్గులు ఉండవచ్చని రైతులకు తెలియజేశారు. అందువల్ల రైతులు ఎవ్వరు కూడా అధిక ధరలకు బ్యారన్‌లను మరియు పొలాలను కౌలుకితీసుకుని పొగాకు పంటను సాగు చేసి నష్టపోవద్దని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐటీసీ మేనేజర్ జి.వెంకటరావు మాట్డాఉతూ మేము సరఫరా చేసే నీళ్లలో కరిగే ఎరువులను అందరూ ఉపయోగించుకోవాలన్నారు. జీపీఐ కంపెనీ ప్రతినిధి ఉన్నం శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ సంవత్సరం పొగాకు పంట ధరలు అంత ఆశాజనకంగా ఉండకపోవచ్చని, మంచి గ్రేడు పొగాకు ఉండవచ్చని అయితే రైతులు మరింత ఇబ్బంది పడాల్సివస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పొగాకు బోర్డు సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## హైందవ ధర్మంపై అవివేకపు మాటలు మాట్లాడడం మానుకోండి

**కలువాయి డిసెంబర్ 12 ప్రభాతవార్త :** హైందవ ధర్మంపై ఫిడియప్ ఎంఎల్‌సి వై వెంకటేశ్వరరావు అవివేకపు మాటాలు మాట్లాడుకోవడం మానుకోవాలని కలువాయి హిందూధర్మ పరిరక్షణసమితి,సమరసత సేవా పౌండేషన్ సభ్యులు హితవు పలికారు. గురువారం విలేఖర్లతో మాట్లాడుతు హైందవధర్మాన్ని కించపరుస్తు నోటికొచ్చినట్లు మాట్లాడిన ఎంఎల్‌సి వెంటనే హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలన్నారు. హిందూ పట్టభద్రులు ఓట్లు వేయకుండానే నువ్వు ఎంఎల్‌సి అయ్యావా! అని సభ్యులు ప్రశ్నించారు. అలాగే స్వయం ప్రకటిత మేదావులైన కొంతమంది రాష్ట్ర సాంస్కృతిక సలహాదారుడిగా పెద్దలు చాగంటి కోటేశ్వరరావు నియామకాన్ని ప్రశ్నించడం సమాజంలో విషబీజాలు నాటడమే అని అన్నారు.చాగంటి వారి నియామకం పట్ల రాష్ట్ర ప్రజలంతా హర్షం వ్యక్తం చేస్తున్న వేళ వీరి అజ్ఞానపు ప్రకటనలను ప్రజలు అసహ్యించుకుంటున్నారని అన్నారు. ఇటువంటి వ్యక్తుల తీరు గురించి బాధ్యత గల హిందూ ఉపాధ్యాయులు ఆలోచించాలని కోరారు. ఇకపై హైందవ ధర్మం జోలికి వస్తే హిందువులు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈసమావేశంలో చల్లా విజయబాస్కర్‌రెడ్డి, కోండారెడ్డి,మల్లికార్జున, చిన్నయ్య, ఎస్ రామచంద్రయ్య, మహష్ తదితరులు పాల్గొన్నారు.

## అందరినీ అకట్టుకున్న దివ్యాంగుల ఆటలపోటీలు



**కావలిరూరల్, డిసెంబర్12 ప్రభాతవార్త :** అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని టిడిపి విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర కార్యదర్శి, కావలి ముసునూరు దివ్యాంగు లకాలనీ అధ్యక్షులు మండవ వెంకటరావు ఆధ్వర్యంలో గురువారం దివ్యాంగులకాలనీ సమీపంలో జరిగిన ఆటలపోటీలు అందరినీ అకట్టుకోవడం జరిగింది. ఈ ఆటలపోటీలలో దివ్యాంగులకు వాటర్‌సైకిల్‌రేస్, స్లో వాకింగ్, ఫాస్ట్ వాకింగ్, రన్నింగ్, సూదిలోదారం, మ్యూజికల్‌ఛైర్స్ వంటి వివిధ రకాలపోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో సుధారాణి, మూగ పోలయ్య, కొందూరు మునెమ్మ, తల్లిబోయిన శ్రీనివాసులు, పోలమ్మ, చిన్నవెంకటేశ్వర్లు, రామలక్షమ్మలు ప్రథమ బహుమతులు సాధించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా కావలి రూరల్ ఎస్ఐ తిరుమలరెడ్డి పాల్గొని ఆటలపోటీలను ప్రారంభించి మాట్లాడారు. దివ్యాంగులు ఏ విషయంలోనూ తీసిపోరని ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లాలని తెలియచేశారు. మండవ వెంకటరావు మాట్లాడారు. దివ్యాంగులు అన్ని విషయాలలో ముందుంటారని ఆటలపోటీలలోకూడా సత్తా చాటగలరని ఈ ఆటలపోటీలద్వారా నిరూపించడం జరిగిందని తెలియచేశారు. ఈ నెల 15వ తేదీన కావలి షాదీమందిర్‌లో జరుగు దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటుచేసిన కార్యక్రమానికి కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొని ఆటలపోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందని తెలియచేశారు. ముఖ్యఅతిధిగా విచ్చేసిన ఎస్ఐ తిరుమలరెడ్డికి ధన్యవాదాలు తెలియచేశారు. ఈ కార్యక్రమానికి పిఈటీగా సోషల్ వర్కర్ నటరాజయ్య, దివ్యాంగుల నేతలు కోడూరు సోమయ్య, షేక్.మహబూబ్‌బాషా, తల్లిబోయిన శీనయ్య, ప్రళయకావేరి వీరరాజు, సుబ్రహ్మణ్యం, కాటమల్లు మాలకొండయ్య మరియు దివ్యాంగులు పాల్గొన్నారు.

## న్యాయవాదులకు అందిస్తున్న హెల్త్ ఇన్సూరెన్స్ తేదీని పొడిగించాలి



**కావలిరూరల్, డిసెంబర్12 ప్రభాతవార్త :** అడ్వకేట్స్‌కు అందిస్తున్న హెల్త్ ఇన్స్యూరెన్స్ తేదీని పొడిగించాలని న్యాయవాది, సామాజిక కార్యకర్త ఐ.సాయిప్రసాద్ గురువారం తెలియచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. న్యాయస్థానంలో తమ వృత్తిని కొనసాగిస్తున్న న్యాయవాదులకు తరచూ ఆరోగ్యసమస్యలు తలెత్తుతాయని వివిధ రకాల ఒత్తిడులకు గురయ్యే అవకాశం ఉంటుందని తెలియచేశారు. న్యాయవాదులు ఇన్స్యూరెన్స్ కట్టుటకు చివరితేదీ ఈ నెల 13వ తేదీగా న్యాయవాదుల స్టేట్ బార్‌అసోసియేషన్‌వారు నిర్ణయించారని తెలియచేశారు. వెంటనే స్టేట్ బార్‌అసోసియేషన్‌వారు స్పందించి గడువుతేదీ పొడిగించాలని ఆయన తెలియచేశారు.

## భూ సమస్యల పరిష్కారినికే రెవెన్యూ సదస్సులు



**వరికుంటపాడు,డిసెంబర్ 12,ప్రభాతవార్త :** భూ సమస్యలను పరిష్కారించాలనే లక్ష్యంతోనే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందని తహశీల్దార్ పసుపులేటి హేమంత్ కుమార్ అన్నారు.మండలంలోని గొల్లపల్లి, తోటల చెరు వుపల్లి గ్రామాల్లో గురువారం రెవెన్యూ సదస్సు లను నిర్వహించి రైతుల నుండి అర్జీలను స్వీకరిం చారు.ఈ సందర్భంగా రెండు గ్రామాల్లో వివిధ సమస్యలపై 28 అర్జీలు రాగా అవి మూటేషన్,సిజెఎఫ్ సమస్యలు,వారసత్వాలు మార్పు వంటి సమస్యలు వచ్చాయని తహశీల్దార్ తెలిపారు.ఈ సమస్యలను పరిశీలించి నిబంధనల మేరకు ఉంటే పరిష్కారిస్తామని తహశీల్దార్ హేమంత్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమములో కార్యాలయ సీనియర్ సహాయకులు కొమ్మి శ్రీనివాసులు,విఆర్వోలు కొండా శ్రీనివాసులు,మనోహర్,స్థానిక టిడిపి నేతలు గంగవరపు పుల్లయ్యనాయుడు,గంగవరపు శివరామయ్య,సర్వేయర్ లు నాయబ్,కె.కొండయ్య ,రైతులు గ్రామ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## మహనీయులను స్ఫూర్తిగా తీసుకోవాలి



**కోవూరు డిసెంబర్ 12 ప్రభాతవార్త :** దేశ స్వాతంత్రం కొరకు అహర్నిశలు కృషి చేసిన మహనీయులు మహాత్మా గాంధీ. రాజ్యాంగం నిర్మాత.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వంటి మహనీయుల ఆశయాలను. ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని మండల పరిషత్ అధ్యక్షురాలు టి పార్వతీ తెలిపారు కోవూరు లోని మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం పంచాయతీలో సుస్థిరాభివృద్ధి అంశాలపై నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ఆమె పాల్గొని మహనీయుల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఎంపీడీవో శ్రీహరి రెడ్డి. ఈ ఓ ఆర్ డి శ్రీనివాసులు. రిసోర్స్ పర్సన్ లు ప్రసాద్ ఎస్ కె . ఎస్ దాని తదితరులు ఉన్నారు

## వ్యవసాయ శాఖ సలహాలు సూచనలు రైతులు పాటించాలి



**కోవూరు డిసెంబర్ 12 ప్రభాతవార్త :** వ్యవసాయం సాగు చేసే రైతులు వ్యవసాయ శాఖ అందించే సలహాలు సూచనలు తప్పక పాటించాలని కోవూరు సహాయ వ్యవసాయ సం చాలకులు సుజాత తెలిపారు. కోవూరు మండలం గుమ్మల్ల దిబ్బ గ్రామ సచివాలయంలో ఉన్న రైతు భరోసా కేంద్రంలో రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బ్యాంకు ద్వారా పంట రుణాలు తీసుకొని రైతులు168 రూపాయలను మీసేవ ద్వారా గాని పోస్ట్ ఆఫీస్ నందు గాని సచివాల ద్వారా గాని డిసెంబర్ 31 లోపు చెల్లించుకుని ఎకరాకు 4200 రూపాయల పంటల బీమా పరిహారాన్ని పొందాలని ఈ సందర్భంగా ఆమె రైతులకు సూచించారు. ప్రస్తుతం చిరుధాన్యాలను దాల్ మిల్స్ ను సబ్సిడీతో అందజేయడం జరుగుతుందని ఆసక్తిగల రైతులు వీటిని సద్విని చేసుకోవాలన్నారు ఆర్ఎన్ఆర్ 150 48 రకానికి వచ్చే అవకాశం ఎక్కువగా ఉందని దీనిని దృష్టిలో రైతులు యూరియా మోతాదు తగ్గించు వాడుకోవాలని సూచించారు.యూరియాను పొటాష్‌తో కలిపి వాడుకోవాలని సూచించారు. అగ్గి తెగులు లేకుండా ట్రైసైక్లోజల్ వాడ రాదని రైతులకు సూచించారు పిలకల దశలో జింక్ సల్ఫేట్ ను పిచికారి చేసుకోవాలన్నారు పురుగు తెగులు ఆశించకుండా మందులు పిచికారి చేయవద్దని ఈ సందర్భంగా రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల డిప్యూటీ తహశీల్దార్ నాజర్ మండల వ్యవసాయ అధికారిని ఇందిరావతి గ్రామ వ్యవసాయ సహాయకులు మోనిక రాజశేఖర్ రైతులు ఉన్నారు.

## విలేకరులపై దాడి చేసిన మోహన్ బాబును కఠినంగా శిక్షించాలి



**బిట్రగుంట డిసెంబర్ 12 ప్రభాతవార్త:** ప్రముఖ సినీ నటుడు, రాజకీయవేత్త మంచు మోహన్ బాబు హైదరాబాదులో తన ఇంటి వద్ద విలేకరులపై తక్షణంగా దాడి చేయడాన్ని మండల సిపిఎం కార్యదర్శి తుమ్మల వెంకయ్య తీవ్రంగా ఖండించారు.మండల సిపిఎం కార్యాలయంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి మూల స్తంభాలైన పత్రికా విలేకరులపై దాడి చేయడానికి తీవ్రంగా ఖండిస్తూ ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## సాగునీటి సంఘాల ఎన్నికలు పారదర్శకంగా జరిగేలా చూడాలి

**బిట్రగుంట డిసెంబర్ 12 ప్రభాతవార్త:** బోగోలు మండలంలోని ఈనెల 14న జరగనున్న సాగునీటి సంఘాల ఎన్నికలు పారదర్శకంగా జరిగేలా చూడాలని మండల వైసీపీ కన్వీనర్ మద్దిబోయిన వీర రఘు యాదవ్ ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికలు జరిగే చోట తప్పనిసరిగా వీడియో రికార్డింగ్ చేపట్టాలని, పోలింగ్ బూతుల్లో బయట వ్యక్తుల ప్రేమయం లేకుండా చూడాలని కోరారు.

## రైతుల మేలుకోసమే రెవెన్యూ సదస్సులు



**కలిగిరి, డిసెంబర్12, ప్రభాతవార్త;** సంవత్సరాల తరబడి పేరుకు పోయిన వ్యవసాయ భూముల యొక్క సమస్యలు తీర్చేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులు రైతులమే లుకోసమేనని కలిగిరి మండల తాసిల్దారు చొప్పా రవీంద్రబాబు తెలిపారు. గురువారం కలిగిరి మం డలంలోని నాగసముద్రం, వీర్నకొల్లు సచివాలయ పరిదిలో రెవిన్యూ సదస్సులు నిర్వహించగా రైతులు అధికంగా పాల్గొని తమ సమస్యలు సద స్సు దృష్టికి తెచ్చారు.1బిలో పేరు నమోదు కానివారు,భూముల్లో తేడాలు, పాస్‌పుస్తకాల్లో భూముల వివ రాల కోసం, పట్టాదార్ పాస్ పుస్తకాలకోసం ఇలా అనేక సమస్యలతో రైతులు రెవెన్యూ సదస్సుల్లో అర్జీలు అందజేశారు. వీటిల్లో కొన్ని సమస్యలు అక్కడికక్కడే పరిష్కారమవ్వగా మరికొన్ని మాత్రం తహశీల్దార్ వెంట తీసుకెళ్లారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ప్రజలు తమ భూముల విషయమై కార్యాలయాలచుట్టూ పనులు కూడా వదిలేసి తిరుగుతుంటారని విషయం తెలుసుకున్న ప్రభుత్వం అధికారులనే రైతుల వద్దకు వెళ్లి వారి సమస్యలను రెవెన్యూ సదస్సుల ద్వారా తీర్యే విదంగా ఈ కార్యక్రమాలను ఏర్పాటు చేసిందన్నారు. ఈకార్యక్రమంలో సంబందిత అధికారులు రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు పొందాలి
## ఘనంగా ప్రసన్న జన్మదిన వేడుకలు



**కోవూరు డిసెంబర్ 12 ప్రభాతవార్త :** మాజీ మంత్రి వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ప్రసన్నకుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం వైసిపి పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన 64 కిలోల బర్త్ డే కేకును కట్ చేశారు.ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ సలహా మండలి మాజీ చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఆయన మరింత ఉన్నత పదవులు పొందాలని ఆయురారోగ్యాలు ఐశ్వర్యాలతో ఉండాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ప్రజలతో ఎల్లప్పు దూమమేకంగా ఉండే ఏకైక నాయకుడు ఆయనే నన్నారు అటువంటి వ్యక్తులు అరుదుగా ఉంటారని తెలియజేశారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు ఈ కార్యక్రమంలో వైసీపీ యువనేత అత్తిపల్లి అనుప రెడ్డి మండల పరిషత్ ఉపాధ్యక్షులు నరసింహులు రెడ్డి జడ్పిటిసి సభ్యురాలు శ్రీలత వైసీపీ సీనియర్ నేతలు మల్లికార్జున రెడ్డి హరి ప్రసాద్ రెడ్డి. చిరంజీవి కే మల్లికార్జున కే.ప్రసాద్ వేణుగోపాల్ శివకుమార్‌రెడ్డి అంజన్‌రావు,ఉప సర్పంచ్ అహ్మద్. గంగవరం సర్పంచ్ లక్ష్మీ కుమారి,ఉపసర్పంచ్ మోష. వేణుగోపాల్ సంపత్‌కుమార్ ,వెంకట రమణారెడ్డి, పెద్ద సంఖ్యలో నేతలు కార్యకర్తలు ఉన్నారు.

## షిరిడి సాయినాధునికి అభిషేక పూజలు



**కోవూరు డిసెంబర్ 12 ప్రభాతవార్త :** కోవూరులోని జాతీయ రహదారుల బలిసి ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో గురువారం ప్రాంతకాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు జగదీష్ స్వామి ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం స్వామి వారికి పూలంగి సేవ పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండుగగా నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రెండు రోజులు శిక్షణాతరగుతులు



**వలేటివారిపాలెం డిశంబరు 12, ప్రభాతవార్త** మండలంలోని సర్పంచ్‌లుకు పంచాయతీకార్యదర్శులకు సచివాలయ సిబ్బందికి గ్రామాణాభివృద్ధిపై నిర్దేశిత లక్ష్యాలు సాధించు నిమిత్తం రెండు రోజులు పాటు శిక్షణా తరగతులు నిర్వహించనున్నారు. మండలంలోని సిబ్బందిని రెండు బ్యాచ్‌లుగా చేశారు. ఒక్కొక్క బ్యాచ్ రెండు రోజులుపాటు ఈ కార్యక్రమానికి హాజరుకా వాల్సి ఉంది. మొదటిబ్యాచ్‌లో సర్పంచ్‌లు,పంచాయతీ కార్యదర్శుల, వీఆర్వోలు, ఏఎన్ఎ మ్‌లు,వెల్ఫేర్ అసిస్టెంట్లు ఇంజనీరింగు అసిస్టెంట్లు, హార్టికల్చరల్ అసిస్టెంట్లు, ఎనర్జీ అసిస్టెంట్లు వెరసి 67మంది ఉన్నారు.అదేవిదంగా రెండవ బ్యాచ్‌లో డిజిటల్ అసిస్టెంట్లు,మహిళా పోలీసులు,సర్వేయర్లు,వ్యవసాయ అసిస్టెంట్లు,వెటర్నరి అసిస్టెంట్లు,మరికొందరు సర్పంచ్‌లు తదితరులు కలిసి 63మంది ఉన్నారు.మొదటి బ్యాచ్ ఈ నెల 16,17తేదీల్లోనూ, 2వ బ్యాచ్ 18,19తేదీల్లోనూ మండలపరిషత్ కార్యాలయంలో ఉ॥9గం॥ నుంచి సాయంత్రం 6గం॥ల వరకు నిర్వహించే ఈ శిక్షణా కార్యక్రమంకు హాజరు కావాలని స్థానిక ఎంపీడీవో నరేంద్రదేవ్ తెలిపారు.

## హనుమకొండపాలెంలో అక్రమమద్యంపై దాడులు



**కావలి, డిసెంబర్12 ప్రభాతవార్త :** జలదంకి మండలం హనుమకొండపాలెం గ్రామంలో చట్టవిరుద్ధంగా మద్యం విక్రయాలు అమ్ముతున్నవారిపై గురువారం కావలి ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ ఎస్.శ్రీనివాసులు సిబ్బందితో ఆకస్మికదాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో జానా మురళి అనే వ్యక్తివద్ద 15 మద్యంబాటిళ్లు స్వాధీనంచేసుకుని అతనిని అదుపులోకి తీసుకున్నారు. సిఐ శ్రీనివాసులు వెంట పిఅండ్‌ఈయస్ఐ యం.దేవిక, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

## దేశ ప్రధానిని కలిసి ఎంపీ వేమిరెడ్డి దంపతులు



**నెల్లూరు రూరల్, డిసెంబర్ 12, ప్రభాతవార్త :** దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం ఢిల్లీలో ప్రధానమంత్రి కార్యాలయానికి ఎంపీ వేమిరెడ్డి దంపతులు వెళ్ళారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రిని శాలువాతో సత్కరి ంచారు. అనంతరం పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి దంపతులను ప్రధాని నరేంద్ర మోడీ ప్రత్యేకంగా పలకరించారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మోడీకి వేమిరెడ్డి దంపతులు కృతజ్ఞతలు తెలియజేశారు. నరేంద్ర మోడీ సారథ్యంలో దేశం మరింత పురోగమిస్తుందని వారు పేర్కొన్నారు. దేశాన్ని అగ్రపథాన నిలుపుతున్న ప్రధాని నరేంద్ర మోడీని కలవడంపై వేమిరెడ్డి దంపతులు సంతోషం వ్యక్తం చేశారు.

## ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్లు, పాలు పంపిణీ



**కోవూరు డిసెంబర్ 12 ప్రభాతవార్త :** మాజీ మంత్రి వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ప్రసన్నకుమార్‌రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో యువనేత అత్తిపల్లి అనూప్ రెడ్డి ఆధ్వర్యంలో రోగులకు పండ్లురొట్టెలు,పాలు పంపిణీ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎనలేని సేవ చేసిన ఏకైక నాయకుడు ప్రసన్నకుమార్‌రెడ్డి అని ఈ సందర్భంగా పలువురు నేతలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు నిరంజన్ బాబు రెడ్డి నరసింహులు రెడ్డి మల్లికార్జున రెడ్డి హరిప్రసాద్ రెడ్డి మల్లికార్జున ప్రసాద్ చిరంజీవి. అంజన్ రావు తదితరులు ఉన్నారు. అంతకుముందు ప్రసన్నకుమార్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక సాయిబాబా గుడిలో ప్రత్యేక పూజలు కూడా నిర్వహించారు.

## సుస్థిర గ్రామ అభివృద్ధికి ప్రణాళికలు తప్పనిసరి



**కోవూరు డిసెంబర్ 12 ప్రభాతవార్త :** గ్రామపంచాయతీలు సుస్థిర గ్రామాభి వృద్ధి సాధించాలంటే తప్పనిసరిగా సరైన ప్రణాళిక అవసరమని ఎంపీడీవో శ్రీహరి రెడ్డి అన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో గురు వారం సుస్థిర అభివృద్ధి ప్రణాళిక అంశాలపై మండలంలోని అన్ని శాఖల అధికా రులకు గ్రామపంచాయతీ సర్పంచ్‌లకు గ్రామ సచివాలయం ఉద్యోగులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు .ప్రతి గ్రామపంచాయతీలో అభివృద్ధికి సంబంధించిన ప్రణాళికలను ఒక సమిష్టిగా వేసుకొని దానిని ఆన్లైన్లో నమోదు చేసుకోవాలన్నారు. తద్వారా ప్రభుత్వం నుంచి నిధులు గ్రామపంచాయతీలకు విడుదలయ్యే అవకాశం ఉంటుందన్నారు ముఖ్యంగా శాస్త్రసాంకేతిక ఫలాలను అందిపుచ్చుకుంటూ పేదరికంలేని ఆర్థిక అసమానతలులేని ఆరోగ్యమైన గ్రామాల నిర్మించుకోవడమే ఈ శిక్షణయొక్క ఉద్దేశం అన్నారు. గ్రామాల్లో సుస్థిర అభివృద్ధి రూపొందించడానికి ప్రభుత్వం కొన్ని ప్రమాణాలను రూపొందించింది అన్నారు. కచ్చితంగా 20 అభివృద్ధి సూచికలు ఆధారంగా ఆ గ్రామం నిర్దేశిత లక్ష్యాన్ని సాధించాలన్నారు. గ్రామపంచాయతీలు రాజ్యాంగం ద్వారా కల్పించబడిన 29 అంశాలపై దృష్టి సారించాలన్నారు. గ్రామ పంచాయతీలు తయారు చేసే ప్రణాళికలు గ్రామానికి ప్రజలకు మోలిక వసతులు కల్పించే దిశగా రూపొందించాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎంపీపీ టీ పార్వతి జడ్పిటిసి సభ్యురాలు శ్రీలత ఈవోపిఆర్ డి.శ్రీనివాసులు ట్రైనింగ్ శిక్షకుల ప్రసాద్ ఎస్దానీలు పలు సూచనలు చేశారు.

## రైలు ఢీకొని వ్యక్తి మృతి

**బిట్రగుంట డిసెంబర్ 12 ప్రభాతవార్త :** విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని బిట్రగుంట రైల్వే 144 ఎల్ సి గేట్ వద్ద బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తిని బెంగళూరు నుండి హౌరా వెళ్లే సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ ఢీకొనడంతో మృతి చెందినట్లు రైల్వే పోలీసులు తెలిపారు మృతుడి వయస్సు సుమారు 55 నుండి 60 సంవత్సరాల మధ్య వేచి ఉంటుందని వారి పేర్కొన్నారు. మృతదేహాన్నిశవ పరీక్ష నిమిత్తం కావలి ఏరియా వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేస్తున్నట్టు రైల్వే పోలీసులు తెలిపారు.

## కుమ్మరగుంట చిరంజీవి చేసిన అక్రమాలు పై చర్యలు తీస్కోండి



**నెల్లూరు అర్బన్, డిసెంబర్ 12, ప్రభాతవార్త** తిరుపతి జిల్లా వైసీపీ అధ్యక్షులు వెంకటగిరి నియోజకవర్గం ఇన్చార్జి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ఇటీవల వైసిపి నుండి బిజెపిలో చేరిన చాగనం గ్రామం అరుంధతియ వాడకు చెందిన మైనింగ్ మాఫీయా డాన్ కుమ్మరి గుంట చిరంజీవి అనే వ్యక్తిని పక్కన పెట్టుకుని వైసిపి సానుభూతి పరుడి అంటూ కూటమి ప్రభుత్వం చిరంజీవిని వేధిస్తున్నారంటూ వెనకేసుకు రావడం దొంగలను వెనకేసుకురావడమేనని చాగానం గ్రామ టిడిపి నాయకులు బద్వేలు జనార్దన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు, ఈరోజు నెల్లూరు కలెక్టర్ కార్యాలయంలో చాగనంగా గ్రామ టిడిపి నాయకులు మీడి యా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామ్ కుమార్ రెడ్డి నిజాలు తెలుసుకోవాలి, నేదురుమల్లి కుటుంబానికి ఎంతో రాజకీ య చరిత్ర వుంది దాన్ని పాడు చేయవద్దు అని కుమ్మరగుంట చిరంజీవి అనే నెర చరిత్ర కలిగిన వ్యక్తిని పక్కన పెట్టుకోవడం ఎంత వరకు సబబు అని సంబో ధించరు మూడు నెలల క్రితం కేసులు నుండి బయట పడేందుకు బిజెపి లో చేరాడు,మీరేమో చిరంజీవి వైసిపి వ్యక్తి అంటున్నారు మీరు మొదట నిజా లు తెలుసుకోండి. వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రభుత్వ భూ ముల్లో, అటవీ భూముల్లో ప్రైవేటు భూముల్లో అక్రమంగా తెల్లరాయిని లోడి 50 కోట్లు పైచిలుకు దోచేసిన నేరస్థుడైన కుమ్మరగుంట చిరంజీవిని పక్కన పెట్టుకుని మీ స్థాయిని దిగజార్చుకోకండి,మైనింగ్ అధికారులు రెవిన్యూ అది కారులు కుమ్మరి గుంట చిరంజీవి చేసిన అక్రమ మైనింగ్ పై క్షుణ్ణంగా సర్వేలు చేసి సుమారు లక్ష టన్నులు అక్రమ రాయిని లోడిసినట్టు దీనికి సంబంధించి ఐదు కోట్ల 36 లక్షల పైన పెనాల్టీని విధించి ఉన్నారు ఇవన్నీ నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి తెలుసుకోవాలి..మరోసారి కుమ్మరిగుంట చిరంజీవి లాంటి నేరస్తులను పక్కన పెట్టుకుని మాట్లాడే ముందు ఆలోచించుకుని మాట్లాడాలని నేదురుమల్లి రాంకుమార్ రెడ్డికి తెలియజేశారు. అనంతరం జెసి కార్తీక్ ని కలిసి వినతి పత్రం సమర్పించారు నెల్లూరు జిల్లా సైదాపురం మండలం చాగనం గ్రామంలో కుమ్మరిగుంట చిరంజీవి అనే వ్యక్తి సర్వే నెంబరు 518, 519లలో సుమారు 12 ఎకరాల పైన ఆక్రమించుకుని ఉన్నాడు, ఈ ప్రభుత్వ భూమిని చిరంజీవి కబంధహస్తాల నుండి విడిపించి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని చాగనం గ్రామ కాపురస్తులు టిడిపి నాయకులు బద్దివోలు జనార్దన్ రెడ్డి బద్ది వోలు రామచంద్రారెడ్డి కందాటి దయాకర్ రెడ్డి నల్లమరి వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్ కలిసి వినతి పత్రం అందించారు. చాగనం గ్రామ ప్రజలు ఇచ్చిన వినిత పత్రాన్ని పరిశీలించిన జిల్లా జాయింట్ కలెక్టర్ కే కార్తీక్ వెంటనే స్పందించి ఆర్డీవో తో ఫోన్లో మాట్లాడి సైదాపురం తాసిల్దార్ తో సమన్వయం చేసుకొని సమస్యను వెంటనే పరిష్కరించి ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకున్నారని నిరూపితమైతే వెంటనే వాటిని స్వాధీనం చేసుకొని ప్రభుత్వ భూమిలో బోర్డులు పెట్టాలని అధికారులను ఆదేశించారు.

## పీఎస్‌జీఎంబీవైపై విస్తృతంగా ప్రచారం చేయండి

### - గోడ పత్రిక ఆవిష్కరణ

**నెల్లూరు, డిసెంబర్ 12, ప్రభాతవార్త-వైద్యం** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అందిస్తున్న సీఎం సూర్య ఘర్ ముఫ్తి బిజిలీ యోజన పథకం యొక్క ఆవశ్య కతపై క్షేత్రస్థాయిలో విస్తృతంగా ప్రచారం చేయాలని, సబ్సిడీల వర్తింపుతో చేకూరే ప్రయోజనాలపై గృహ వినియోగదారులకు అవగాహన కల్పించాలని టెక్నికల్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శేషాద్రి బాల చంద్ర సూచించారు. గురువారం ఏపీఎస్పీడీసీఎల్, నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం దర్గా మిట్టలో ఉన్న విద్యుత్ భవన్ ఆవరణలోని ఉద్యో గుల నిరంతర అధ్యయన కేంద్రంలో విద్యుత్ శాఖలో పని చేస్తున్న సిబ్బందికి ప్రధానమంత్రి సూర్యఘర్ ముస్తి బిజిలీ యోజన పథకంలో భాగమైన సోలార్ రూఫ్స్ యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కల్పించే దిశగా రెండు రోజుల శిక్షణా కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న టెక్నికల్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శేషాద్రి బాలచంద్రతో పాటు పవర్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ డిప్యూటీ డైరక్టర్ ముత్తు కుమార్ చేతుల మీదుగా పోస్ట ర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ శేషాద్రి బాల చంద్ర మాట్లాడుతూ పీఎం సూర్యఘర్ ముస్తీ బిజిలీ యోజన పథకం గృహ వినియోగదారులకు మాత్రమే వర్తిస్తుందన్నారు. ఈ పథకాన్ని ప్రతి గృహ వినియోగదారుడు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ సబ్సిడీతో ఇంటిపై కప్పు మీద సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటుతో ప్రయోజనం చేకూర్చే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వ ప్రారంభించిన పీఎం సూర్యఘర్ ముప్తి బిజిలీ యో జన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని, విద్యుత్ అధికారులు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పీఎం సూర్యఘర్ ముస్తి బిజిలీ యోజన పథకాన్ని పోర్టల్ ద్వారా రిజిస్టర్ చేయించుకునే విధంగా గృహ వినియోగదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం పవర్ ఆస్ట్రో టెక్నాలజీస్ ఫౌండర్ పి.శ్రీకాంత్ మాట్లాడుతూ గృహ వినియోగదారులకు ప్రభుత్వం అందిస్తున్న సోలార్ రూఫ్ టాప్ ప్లాట్ సామర్థ్యం ఒక కిలో వాటుకు నెలసరి 120 యూనిట్లు చొప్పున ఏడాదికి రూ.8వేలు, రెండో కిలో వాట్లకు నెలసరి 240 యూనిట్లు చొప్పున ఏడాదికి రూ.20వేలు, మూడో కిలో వాట్లకు నెలసరి రూ.360 యూనిట్లు చొప్పున ఏడాదికి రూ.32,400 వరకు వినియోగ దారునికి ఆదా అవుతుందన్నారు. ఒక కిలో వాట్‌కు రూ.30వేలు, రెండు ఒక కిలో వాట్స్‌కు రూ.60వేలు, మూడో కిలోవాట్స్‌కు రూ.78,000 చొప్పున ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుందన్నారు. నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇవాట్యూట్ డిప్యూటీ డైరక్టర్ ముత్తుకుమార్ మాట్లాడుతూ సాధారణంగా పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ని బట్టి బిల్లులు వస్తుందన్నారు. నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ డిప్యూటీ డైరక్టర్ ముత్తుకుమార్ మాట్లాడుతూ సాధారణంగా పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను బట్టి బిల్లులను వస్తుండటంతో సామాన్య వినియోగదారులు తమకు వచ్చే కొద్దిపాటి జీతం, లేదా తక్కువ సంపాదనతో కరెంటు బిల్లులు చెల్లించలేక ఇబ్బంది పడుతుంటారని, అలాంటి పరిస్థితులనుదృష్టిలో ఉంచుకున్న కేంద్ర ప్రభుత్వం బిల్లుల నుంచి కొంత మేర ఊరట కల్పించే లక్ష్యంతో యోచన చేసిన కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి సూర్యఘర్ ముస్లి బిజిలీ యోజన పథకాన్ని అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. గృహ వినియోగదారుని ఇంటి పై కప్పు కనీసం 10 చదరపు మీటర్లు/100 చదరపు అడుగులు కలిగిన స్థలంలో ఒక కిలో వాట్ సామర్థ్యం కలిగిన సోలార్‌ను ఏర్పాటు చేసుకునేందుకు రూ.80వేలు ఖర్చవుతుందన్నారు. అందులో ప్రభుత్వం నుంచి రూ.30వేలు, 2 కిలో వాట్లకు 60వేలు, మూడు కిలో వాట్లకు గరిష్టంగా రూ.1.90 లక్షలు ఖర్చవుతుండగా రూ.78వేలు చొప్పు న రాయితీ వర్తిస్తుందన్నారు. ఒక లబ్దిదారుడు గరిష్టంగా మూడు కిలోవాట్లకు సామర్థ్యం కలిగిన సోలార్ రూప్టాప్పు ఏర్పాటు చేసుకునే అవకాశం ఉంటుంద న్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ లక్ష్మీ ప్రసూన, ఏపీఎస్పీడీసీఎల్, నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్ట్యూబ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో రజత పథకం గెలిచిన చంద్ర



**ఉలవపాడు, డిసెంబర్ 12, ప్రభాతవార్త** ఉలవపాడు గ్రామం కు చెందిన ఈర్ల చంద్రశేఖర్ జాతీయ స్థాయిలో రజక పత కం సాధించారు.కావలి ఆర్టీసీడిపోలో కాని స్టేబుల్‌గా పని చేస్తున్న చంద్రశేఖర్ 7వ తేదీ నుండి 9వతేదీ వరకు విశా ఖపట్నం లో ఏఎస్ఆర్‌టీయు ఆధ్వర్యంలో జరిగిన జాతీయ స్థాయి అథ్లెటిక్స్ మీట్‌లో షార్ట్‌ఫుట్ అంశం నందు రెండో స్థానం సాధించి రజత పతకంను కైవసం చేసుకున్నాడు. గత నెలలో విజయవాడలో జరిగిన రాష్ట్ర స్థాయి ఏపీఎస్ఆర్టీసీ అథ్లెటిక్స్ మీట్‌లో మొదటిస్థానం సాధించి స్వర్ణపతకంతో జాతీయ స్థాయికి ఎం పికయ్యారు. జాతీయస్థాయిలో పతకం సాధించడం పట్లఉలవపాడు గ్రామ స్తు లు,స్నేహితులు,కావలి డిపోఅధికారులు,సిబ్బందిఅభినందనలు తెలియజేశారు.

## ఘనంగా వైసిపి అధికార ప్రతినిధి ప్రసన్నకుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలు



బుచ్చి డిసెంబర్ 12 ప్రభాతవార్త వైసిపి అధికారం ప్రతినిధి,మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమా ర్‌రెడ్డి జన్మదిన వేడుకలను బుచ్చిరెడ్డిపాళెం పార్టీ కా ర్యాలయంలో వైసిపి నేతలు ఘనంగా నిర్వహించా రు. టౌన్ అద్యక్షులు టంగుటూరు మల్లికార్జునరెడ్డి నేతృత్వంలో ఈకార్యక్రమాన్నినిర్వహించారు. కేకు ను కట్ చేసి నాయకులందరికి పంచిపెట్టారు. మా జీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఆయురా రోగ్యాలతో,అష్టయిశ్వర్యాలతో ఉండాలని కాంక్షిం చారు. నాయకులందరు సంతోషంతో ఒకరికి ఒక రు కేకు తినిపించుకున్నారు. ఈకార్యక్రమంలో వైసి పి మండలాద్యక్షులు చెర్లో సతీష్‌రెడ్డి, వైసిపి కౌ న్సిలర్లు షేక్.షాహుల్, షేక్ షకిలా బేగం.బెల్లం మ ల్లారెడ్డి,మోర్ల జయంతి,బిట్రగుంట ప్రమీలమ్మ, కం తా అనంతమ్మ, యానాదిరెడ్డి, కోఆప్షన్ మెంబర్ షేక్ ఇర్షాద్, కో ఆప్షన్ మెంబర్ దస్తగిరి, మైనార్టీ నాయకులు షేక్.అల్లాబక్ష ,యువజన విభాగం అధ్యక్షులు బట్టావిల్సన్, కోదూరుమదసూదన్‌రెడ్డి ,ఇప్పగుంట విజయబాస్కర్‌రెడ్డి ,రేబాలనాయ కులు పోశింరెడ్డి శ్రీనివాసులురెడ్డి, దయాకర్‌రెడ్డి ,కృష్ణారెడ్డి,కాగులుపాడునాయకులు వినోద్‌రెడ్డి, మినగల్లు నాయకులు పిడుగు మధు,వవ్వేరు నాయ కులు శ్రీకాంత్‌రెడ్డి, పలువురు వైసిపినాయకులు ,కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## మెరుగైన వైద్యసేవలు అందించండి



**నెల్లూరు, డిసెంబర్ 12, ప్రభాతవార్త-వైద్యం** ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వచ్చే నిరుపేద రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా వారి కనీస అవస రాలు తీర్చేలా హాస్పిటల్ డవలప్‌మెంట్(హెచ్ఏఎస్) సభ్యులు కృషి చేయాలని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సూచించారు. ప్రభుత్వం నూతనంగా పెద్దాసుపత్రికి హెచ్ఏఎస్ కమిటీని నియమించింది. ఆ కమిటీ కోఆర్డినేటర్ మదపర్తి శ్రీనివాసులతో పాటు కమిటీ సభ్యులు బోడే వీరబ్రహ్మానందరెడ్డి, సయ్యద్ అబిదా సుల్తానా, దారా మల్లిఖార్జున మొగరాల సురేష్‌లు గురువారం నగరంలోని దుర్గామిట్టలో ఉన్న ప్రభుత్వ మెడికల్ కళాశాలలోని సెమినార్ హాల్లో ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ ఎంఆర్, సిటీ, అల్ట్రాసౌండ్ స్కాన్, ఎకో, ఎక్స్‌కే అన్ని రకాల రక్త పరీక్షలు అందుబాటులో పెద్దాసుపత్రిలో ఉన్నాయన్నారు. నిష్ణాతులైన డాక్టర్లున్నారన్నారు. పెద్దాసుపత్రికి నిరుపేదలు ఎక్కువగా వైద్యం కోసం వస్తారన్నారు. వారికి అండగా నిలిచి నాణ్యమైన వైద్యం అందించేలా కృషి చేయాలన్నారు. కమిటీ సభ్యులు నిత్యం పర్యవేక్షిస్తూ ఐక్యంగా ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేయాలన్నారు. డాక్టర్లు, ఆసుపత్రి అధికారులు సమస్యల పరిష్కారానికి హెచ్ఏఎస్ కమిటీ ద్వారా మాత్రమే తన వద్దకు రావాలని సూచించారు. నేరుగా తన వద్దకు రావద్దని, హెచ్ఏఎస్ కమిటీని గౌరవించాలన్నారు. నూతన కమిటీ కోఆర్డినేటర్ మదపర్తి శ్రీనివాసులు మాట్లాడుతూ ఆసుపత్రిలో తాగునీరు, పారిశుధ్యం రక్షణ తగిన పరికరాలు ఏర్పాటు చేయడం, సకాలంలో మందులు కొనుగోలు చేసేలా చూడటం లాంటి కార్యక్రమాలు వేగవంతం జరిగేలా చూస్తామన్నారు. ఇక్కడ ఉన్న సమస్యలను కలెక్టర్ వద్దకు తీసుకెళ్లి పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సిద్దానా యక్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నాగ రాజమన్నార్, ఆర్టీసీ రీజనల్ చైర్మన్ సన్నపురెడ్డి సీనియర్ నాయకులు కర్నాటి ఆంజనేయరెడ్డి, సురేంద్రరెడ్డి, జిల్లా అధ్యక్షుడు వంశీధర్, ఎమ్మెల్యే కార్యాలయ ఇన్‌ఛార్జీ కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, జనసేన నాయకుడు సుందరరామిరెడ్డి, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీల అభివృద్ధికి దోహదపడాలి



**సైదాపురం, డిసెంబర్ 12, ప్రభాతవార్త** అధికారులు, ప్రజాప్రతినిధులతో భాగ స్వామ్యమై సమన్వయంతో పనిచేసి గ్రామ పంచాయతీల అభివృద్ధికి దోహదప డాలని ఏపీఎస్ఐఆర్డీ పీఆర్ రాష్ట్ర పరిశీలకులు ఏ.రమేష్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై ఎంపీడీఓ పురుషోత్తం శివకుమార్ ఆధ్వ ర్యంలో ప్రజాపరిషత్ కార్యాలయ ప్రాంగణంలో గురువారం ప్రజాప్రతినిధులకు, సచివాలయ సిబ్బందికి శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పరిశీలకులు ఏ.రమేష్ అతిధిగా పాల్గొని మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతా ల్లో నివసిస్తున్న ప్రజలు యొక్క జీవన ప్రమాణాలతో పాటు వారి యొక్క ఆర్థిక పరిస్థితిపై అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు గ్రామాల్లో ప్రజల్లో ప్రజలతో భాగస్వామ్యంతో పని చేసి గ్రామ పంచాయతీల అభివృద్ధికి దోహదపడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖాధికారిణి హైమావతి, విస్తరణ అధికారి జిలాని బేగ్ తదితరులు పాల్గొన్నారు.

## కోలగట్ల గ్రామంలో రెవెన్యూ సదస్సు



**నంగం డిసెంబర్ 12 ప్రభాతవార్త** సంగం మండలంలోని కోలగల్ల గ్రామంలో తహసిల్దారు సోమ్లానాయక్ ఆధ్వర్యంలో రెవిన్యూ సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయన భూ సమస్యలపై పలు అర్జీలు స్వీకరించారు. మాటా ్లడుతు ప్రజల సమస్యలు పరిష్కరించేందుకే రెవి న్యూ సదస్సులు నిర్వహి స్తున్నట్లుతెలిపారు.ప్రజలుఈ అవకాశాన్ని సద్వినియోగంచేసుకోవాలని అన్నారు.

## పలు దొంగతనాలకు పాల్పడ్డ నిందితులు అరెస్టు



**ఉలవపాడు, డిసెంబర్ 12, ప్రభాతవార్త** కావలి మండలం చెన్నైపాలెం గ్రామా నికి చెందిన బుట్టి వెంకటరావు అను అతను ఈనెల 8న సాయంత్రం 4గంటల సమయంలో వీరేపల్లి జంక్షన్ వద్ద ఉన్నటువంటి బస్సు షెల్టర్ వద్ద ఉండగా ఇద్దరు వ్యక్తులు యూనికాన్ మోటారు సైకిల్‌పై కావలి వైపు నుండి వచ్చి బుట్టి వెంకటరావును కత్తితో బెదిరించి సెల్‌ఫోన్ లాక్కొని వెళ్లిపోయినట్లు అంతట వెం కటరావు ఉలవపాడు పోలీసు స్టేషన్‌కు వచ్చి రిపోర్టు ఇవ్వగా సదరు రిపోర్టుపై ఎస్సై అంకమ్మ కేసు నమోదు చేశారు. తదుపరి కేసు దర్యాప్తులో భాగంగా కందుకూరు సీఐ వెంకటేశ్వర్లు ఉలవపాడు ఎస్సైతో ఒకటే సిబ్బందితో ఉలవ పాడు మండలంలోని ఎన్‌హెచ్16 రాజుపాలెం జంక్షన్ వద్ద ఉదయం 10.30 గంటల సమయంలో వాహనాలు తనిఖీ చేయుచుండగా ఇద్దరు వ్యక్తులు యూ నికాన్ మోటారు సైకిల్‌పై రాగా అంతట సీఐ వెంకటేశ్వర్లు సదరు వాహనాన్ని ఆపి వారి వివరాలు అడగగా వారు తడబడుతూ సమాధానం చెప్పే సరికి సీఐ వారి యూనికాన్ మోటారు సైకిల్‌ను తనిఖీ చేయగా అందులో ఒక సెల్‌ఫోన్ ఒక కత్తి ఉండటంతో సీఐ వారిని గట్టిగా అడగగా వారి పేర్లు పరిగ రమేష్, మల్లీ దివ్యతేజ అని చెప్పారు. వారు ఇరువురు రోడ్డుపై దొంగతనాలు చేస్తూ ఉంటామని ఈ క్రమంలో ఈనెల 8 న వీరేపల్లి జంక్షన్ వద్ద ఉన్నటువటి బస్ షెల్టర్ వద్ద ఒక వ్యక్తిని కత్తితో బెదిరించి అతని వద్ద సెల్‌ఫోన్ తీసుకుని వెళ్లిపోయామని చెప్పగా అంతటా సీఐ నిర్ధారించుకుని అరెస్టు చేసి వారి ఇరువురిని మెజిస్ట్రేట్ వద్ద హాజరు పరచమైంది. వారు ఇరువురిని కందుకూరు సీఐ వెంకటేశ్వరు, ఉలవపాడు ఎస్సై అంకమ్మ చాకచక్యంగా పట్టుకుని వారి వద్ద నుండి సెల్ ఫోన్, కత్తి, యూనికాన్ మోటారు సైకిల్ స్వాధీన పరుచుకున్నారు. వారి ఇరువురి గురించి విచారించగా వారిది బోగోలు మండలంలోని అల్లిమడుగు సంఘం అని తెలిసింది. బిట్రగుంట పోలీసు స్టేషన్ నందు పిరిగ రమేష్‌పై రౌడీషీట్ మల్లీ దివ్య తేజపై సస్పెక్ట్ షీట్ ఉన్నట్లు వీరు ఇరువురిపై పలు పోలీసు స్టేషన్‌లో పలు రకాల కేసులు ఉన్నట్లు తెలిసింది. నిందితులను చాకచక్యంగా పట్టుకున్న కందుకూరు సీఐని, ఉలవపాడు ఎస్సై, వారి సిబ్బందిని కందుకూరు డీఎస్పీ బాలసుబ్రహ్మణ్యం అభినందించారు.

## అందరికి అందుబాటులో ఉంటా

### - సమస్యలను పరిష్కరిస్తా



**నెల్లూరు, డిసెంబర్ 12, ప్రభాతవార్త -వైద్యం** ఎన్నికల సమయంలో ప్రచారా లకు వచ్చిన నేతలు.. గెలిచిన తర్వాత ఓటర్లకు అందుబాటులో ఉండరు కానీ మంత్రి పొంగూరు నారాయణ సతీమణి రమాదేవి మాత్రం డిఫరెంట్ భర్తను గెలిపించాలంటూ ఎన్నికల సమయంలో విస్తృతంగా ప్రచారం చేసిన ఆమె.. నారాయణ గెలిచి మంత్రి అయిన తర్వాత కూడా కార్యకర్తలకు ఆమె అందుబా టులో ఉంటున్నారు. దివ్యాంగులకు వీల్ చైర్లు, వీది వ్యాపారులకు తోపుడు బం డ్లు పంపిణీ చేస్తూ నేనున్నానని భరోసా ఇస్తున్నారు. తాజాగా ముస్లిం మ హిళ లతో ఆమె ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఆప్ క్రైస్ హై అంటూ అంద రిని చిరునవ్వుతో పలకరించారు. వారి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి ముస్లిం మహిళలకుఅండగా ఉంటానని అన్నారు. ఎలాంటి కష్టం వచ్చినా తనను సంప్రదించాలని రమాదేవి పిలుపుని చ్చారు. మంత్రి పొంగూరు నారాయణ గెలుపు కోసం పని చేసిన ప్రతి ఇక్కరికి తోడుగా ఉంటానని ఈ సందర్భంగా ఆమె భరోసా ఇచ్చారు. అనంతరం ముస్లిం మ హిళలకు పలు గేమ్స్ నిర్వహించి వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమం నారాయణ మెడికల్ కాలేజీ ఆడిటోరియంలో జరిగింది.

## బిట్రగుంటలో రైల్వే ఫ్లై ఓవర్, బాక్స్ టైప్ బ్రిడ్జ్ ల నిర్మాణానికి త్వరలో శ్రీకారం



**బిట్రగుంట డిసెంబర్ 12 ప్రభాతవార్త:** విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని బిట్రగుంట రైల్వే స్టేషన్ సమీపంలోని 144, 143 ఎల్ సి రైల్వే గేట్ల స్థానంలో ఫ్లై ఓవర్, బాక్స్ టైపు బ్రిడ్జిల నిర్మాణానికి త్వరలో శ్రీ కారం చుట్టను న్నట్లు కావలి శాసన సభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి చెప్పారు బిట్రగుం టలో గురువారం సీనియర్ డిఈఎన్ (సౌత్ )కేడిఎస్ కృష్ణతో కలిసి 143 144 ఎల్సి గేట్ల ను ఆయన పరిశీలించారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ 144 ఎల్ సి గేట్‌వద్ద ఫ్లై ఓవర్ బ్రిడ్జి మంజూరు అయినందని తెలిపారు. అయితే స్థాని కులకు ఇబ్బంది లేకుండా వారి సమ స్యలను దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్ కష్టాలు తీర్చేందుకు త్వరలో డి పి ఆర్‌ని రూపొందించి నిర్మాణపు పను లు చేపడతామ న్నారు 143వ గేటు వద్ద బాక్స్ టైపు నిర్మాణం కూడా చేపట్టేలా చర్యలు తీసు కుంటామ న్నారు. సీనియర్ డిఇఇ (సౌత్) కేడిఎస్ కృష్ణ తో కలిసి వివిధ రకాల డిజైన్లను పరిశీలించారు. ఆర్ అండ్ బి అధికారులు కూడా మీరు వెంట ఉండి వారి సలహాలు సూచనలు కూ డా తీసుకొని చర్చించారు. త్వరతగ తిన వీటిని నిర్మాణాన్ని పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని రైల్వే అధికారు లును ఆయన కోరారు. రాష్ట్ర ప్రభు త్వం తరఫున తన వంతు పాలనా పరమైన అనుమతులు సహకారాన్ని అందించడం జరుగుతుందన్నారు. ఇటీవల తాను ఈ ప్రాంత ప్రజ లు తీవ్ర ట్రాఫిక్ సమస్యలతో ఇబ్బందులు పడుతుండడంతో విజయవాడ రైల్వే డివిజన్ మేనేజర్ ని కలిసి ఆయన దృష్టికి తీసుకువెళ్లి ఫ్లై ఓవర్ బాక్స్ టైపు నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని కోరగా దానికి స్పందించి రైల్వే ఉన్న తాధికారులు చొరవ తీసుకోవడం శుభ పరిణామం అన్నారు.నెల్లూరు పార్ల మెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో ఈ ప్రాంతంలో రైల్వే అభివృద్ధికి తన వం తు సహ కరాన్ని అందిస్తానని ఆయన చేప్పా రు.భవిష్యత్తులో నియోజకవర్గంలో ఎల్ సి గేట్ల స్తానములో ఫ్లై ఓవర్ల నిర్మానానికి కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్ర మంలో రెవెన్యూ,ఆర్ అండ్ బి శాఖల అధికారులతో పాటు సోమ శిలా ప్రాజెక్టు కమిటి మాజీ చైర్మన్ మదుబాబు నాయుడు మండల టిడిపి కన్వీనర్ మాలెపాటి నాగేశ్వరరావు మండల బిజెపి కన్వీనర్ నుకసాని శ్రీనివాసులు మాజీ ఎంపిటిసి చిలక పాటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## సంగం వసతి గృహాన్ని తనీఖి చేసిన సోషల్ వెల్ఫేర్ డిప్యూటి డైరక్టర్



**సంగం డిసెంబర్ 12 ప్రభాతవార్త** సంగం ఎస్‌సి బాలికల వసతి గృహాన్ని ఆకస్మిఖ సోషల్ వెల్ఫేర్ డిప్యూటి డైరక్టర్ శ్రీనివాసులు తనీఖి నిర్వహించి వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా వసతి గృహం ప్రాంగణంలో ఉన్న వర్షపునీటిని పరిశీలించిన ఆయన వెంటనే నీటిని తొలగించాలని పంచాయితీ అధికారులకు సూ చించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు జిల్లాలో హాస్టల్‌లో వసతి గృహాల లో మౌళిక వసతి గృహాలలో మౌళిక వసతులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. హాస్పటల్స్‌లో మౌళిక వసతులు కల్పించేందుకు స్వచ్ఛంధ సంస్థలు కూడా ముందు కు వస్తున్నాయని తెలిపారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులకు కలగకుండా చూస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. జిల్లాలో ఉన్న హాస్టల్స్‌అ భివృద్ధి గురించి దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి దృష్టికి తీసుకొని వెళ్ళనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.

## పుట్టా ఆద్వర్యంలో ఉచిత వైద్యశిబిరం



**బుచ్చి డిసెంబర్ 12 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని కొట్టాలు గ్రామం లో జొన్నవాడ దేవస్థానం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయు డు,కౌన్సిలర్ లక్ష్మీకాంతమ్మ నేతృత్వంలో నారాయణ హాస్పటల్ ఆద్వర్యంలో వైద్యశిబిరం నిర్వ హించారు. గ్రామంలో పలువురుకి ఈ వైద్యశిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహించా రు. కంటి వైద్యనిపుణులు డాక్టర్ కమతం ప్రశాంత్,జనరల్ సర్జన్ షాహుల్ షమీద్, గైనకాలజిస్టు కావ్యశ్రీ ప్రజలకు వైద్యపరీక్షలు నిర్వహించారు.సుమారు 40 మందికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించనున్నట్లు డాక్టర్లు తెలిపారు. ఈకార్యక్రమంలో పంచాయితీ సెక్రటరీ కె.సిందూర, ఎఎన్ఎం దొరసానమ్మ, ఆశావర్కర్ బి.బావనా, ఉపసర్పంచ్ సందాని, అహ్మద్‌భాషా, హుసేన్‌భాషా, ఇస్మాయిల్, వేణు, గోపసాని పెంచలయ్య,అనీల్, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## అందరి సహకారంతో కావలిని కనకపట్నం చేస్తా : ఎమ్మెల్యే





**కావలి, డిసెంబర్12 ప్రభాతవార్త** ముస్లింలు నా ఆత్మబంధువులు అని, అందరి సహకారంతో కావలిని కనకపట్నం చేస్తానని, ప్రతి యువతకు ఉపాధి కల్పించడమే తన లక్ష్యమని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి హర్షధ్వానాలమధ్య తెలిపారు. కావలి పట్టణ జెండాచెట్టు వద్ద శ్రీశ్రీశ్రీ నాగూర్ స్వాములవారి గంధమ హోత్సవం కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. దర్గావద్దకు విచ్చేసి న ఎమ్మెల్యే దగుమాటికి దర్గా కమిటీ సభ్యులు ఘనస్వాగతం పలికారు. భారీ ఊరే గింపుగా దర్గావద్దకు జెండాలను తీసుకువచ్చారు. దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వ హించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కిక్కిరిసిన జనంమధ్య ఎమ్మెల్యే దగుమాటి తనవాణిని వినిపించారు. గంధమహోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతో షంగా ఉందన్నారు. చదువుకునే రోజులనుండి ప్రతి సంవత్సరం గంధమహోత్సవం రోజున దర్గావద్దకు రావడం జరుగుతుందన్నారు. తాను ఎమ్మెల్యే గెలిచానంటే ముస్లింసోదరుల పాత్ర ఎంతో ఉందన్నారు. నిజాయితీకి ప్రతీక ముస్లిం సోదర, సోదరీమణులని వారంతా తనకు ఆత్మబంధువులన్నారు. ముస్లింలకు ఏ కష్టం వచ్చినా ముందుంటానన్నారు. కావలి నియోజకవర్గంలో భారీ గా పరిశ్రమలు రానున్నాయన్నారు. యువతకు ఉద్యోగాలు వస్తాయన్నారు. కావలి నియోజకవర్గ అభివృద్ధికోసం అహర్నిశలు పాటుపడుతున్నానన్నారు. కావలి నియో జకవర్గ ప్రజలకు కాపుకాస్తూ తన పాలన సాగుతుందన్నారు. టిడిపి పట్టణ అధ్య క్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, టిడిపి కావలి నియోజకవర్గ కన్వీనర్ గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, జనసేనపార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జి అళహరి సుధాకర్, టిడిపి నాయకులు, కార్యకర్తలు, దర్గాకమిటీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## లే అవుట్ లను ఆకస్మిక తనిఖీ చేపట్టిన హౌసింగ్ పీడీ



**అల్లూరు డిసెంబర్ 12 ప్రభాతవార్త:** ఆల్లూరు మండలం లోని నార్త్ మోపూర్ లేఅవుట్ అల్లూరులోని దయాకర్ రెడ్డి లేఅవుట్ లను నెల్లూరు హౌసింగ్ పీడీ. వేణు గోపాల్ గురువారం నాడు ఆకస్మిక తనిఖీ చేపట్టారు ఈ సందర్భంగా ఆయన లేఅవుట్ లోని మౌలిక సదుపాయాలును పరిశీలించారు అసంపూర్తిగా ఉన్న ఇళ్లను మార్చి నెలాఖరు లోపల పూర్తి చేయాలని అల్లూరు హౌసింగ్ ఏఈ ని ఆదేశించారు లేకుంటే బిల్లులు వెనక్కి వెళ్లిపోతాయని తెలిపారు మండలంలో ఇల్లు లేని పేదలతో పాటు ఎస్టీ లబ్ధిదారులు ఎవరు కూడా ప్రధాన మంత్రి ఆవాసన యోజన 2.0 సర్వే లో మిస్ కాకుండా ప్రతి ఒక్క లబ్ధిదారుని నమోదు చేయాలని తెలిపారు కాంట్రా క్టర్లను పిలిపించి ఆగిపోయిన ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్లు చేత 100 డేస్‌లో టార్గెట్లు పూర్తిచేసే విధంగా బిల్లులు చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో అల్లూరు నగర పంచాయతీ కమిషనర్ ఉమామహేశ్వరరావు హౌసింగ్ ఏఈ డిబీ వెంకటేశ్వర్లు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సురే ష్ మాధవరావు సౌఖ్య పాల్గొన్నారు